విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 19, ఏప్రిల్ 2025

మంత్రి టీజి భరత్‌కు నిరసన సెగ

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పై ఇంచార్జ్ మంత్రికి తెలుగు తమ్ముళ్ల ఫిర్యాదులు షాడో ఎమ్మెల్యేగా ఉంటూ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తల్లి లీలావతి అన్యాయం చేస్తోందని ఆరోపణ,ఇంచార్జ్ మంత్రి ఎదుటే తెలుగు తమ్ముళ్ల బాహబాహికి దిగారు. పార్టీ కోసం కష్టపడిన తమకు కనీస గౌరవం ఇవ్వలేదంటూ శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుఇన్చార్జి మంత్రి ఎదుట తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వంతో పోటీపడి గెలిచిన తనకు కనీస గౌరవం ఇవ్వలేదని శింగనమల మండలం వెస్ట్ నరసాపురం ఎంపీటీసీ అంజనమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీకి రాజీనామా చేస్తున్నానంటూ ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్ కు రాజీనామా లేఖను అందజేశారు.ఇంచార్జ్ మంత్రి ఎదుటే ఎల్లనూరు మండలం బొప్పేపల్లి గ్రామానికి చెందిన రవి, వాసాపురం గ్రామానికి చెందిన వాసాపురం బాబు మధ్య వాగ్వాదం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్, స్టోర్ డీలర్ల విషయంలో తమకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేసిన వాసాపురం బాబు, వైసీపీ ప్రభుత్వంలో పార్టీ కోసం కష్టపడిన తమకు న్యాయం జరగలేదని వాసాపురం బాబు ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి సీనియర్ నాయకుడు వాసాపురం అదే మండలానికి చెందిన బొప్పేపల్లి రవి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందర బహాబహీకి దిగారు, దళిత వ్యక్తినైనా తనకు దళిత ఎమ్మెల్యే బండారు శ్రావణి అన్యాయం చేస్తుందంటూ కణంపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కణంపల్లి ప్రసాద్ ఆవేదన వెలిబు చ్చారు. అక్రమ కేసులతో తనను తీవ్రంగా మానసికంగా టార్చర్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు కణంపల్లి ప్రసాద్ ను గెస్ట్ హౌస్ నుంచి పోలీసులు బయటకు తోశారు, పోలీసుల తీరుపై తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు.పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను జైలుకు పంపించిన సంస్కృతి టిడిపి దని మండిపడ్డారు. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా ఇన్చార్జి మంత్రి భరత్ ఎదుటే, కొట్లాటలకు రాళ్లు రువ్వుకొనే స్థాయికి తెలుగు తమ్ముళ్లు వచ్చారని, తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి స్థానం లేకుండా పోయిందని తెలుగు తమ్ముళ్లు నియోజకవర్గంలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించండి

విశాలాంధ్ర-గుంతకల్లు: వేసవి నేపథ్యంలో ఎండ తీవ్రతకు గురికాకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెంట్.డాక్టర్ జయవర్ధన్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మే నెలలో ఉష్ణోగ్రతలు ఏప్రిల్ లోనే ఎక్కువగా ఉన్నాయన్నారు. ఎండ తీవ్రతలకు తల తిరగడం మత్తు నిద్ర ,తీవ్రమైన జ్వరం కలిగి ఉండటం లేదా పూర్తి అపస్మారక స్థితి ఉంటుందని అలాంటప్పుడు తప్పకుండా వైద్య సేవలో చేయించుకోవాలని ముఖ్యంగా పిల్లలు, బాలింతలు, వృద్ధులు, టీపీ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వీరు తప్పనిసరిగా బయటికి వెళ్ళవలసి వచ్చినప్పుడు నీడ కోసం తలకు టోపీ, టువాలు,గొడుగు తీసుకుని వెళ్లాలని వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉప్పు కలిగిన మజ్జిగ, ఓఆర్ఎస్ కలిపిన నీటిని ఎక్కువగా తాగాలని సూచించారు.

జిల్లా అధ్యక్షుడిని కలిసిన రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సంయుక్త కార్యదర్శి సివి.రంగారెడ్డి

విశాలాంధ్ర-గుత్తి: పట్టణానికి చెందిన వైయస్సార్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రెటరీ సివి రంగారెడ్డి శుక్రవారం అనంతపురం నగరంలో వైస్సార్సీపీ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రెటరీ సివి రంగారెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవిని కేటాయించినందుకు మర్యాదపూర్వకంగా కలసి శాలువా మాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్, ఈవి రమణారెడ్డి,సీనియర్ నాయకులు పాల్లేటి మధుసూదన్ రెడ్డి, గుత్తి అన్వర్ శ్రీనివాస్ రెడ్డి, వెల్డింగ్ రాఫ్, శ్రీనివాసులుయాదవ్, తిరుపాల్ రెడ్డి,భాషా, చెన్నారెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు అయ్యప్ప మృతి

నివాళ్లర్పించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

విశాలాంధ్ర-అనంతపురం: సీపీఐ నాయకుడు అయ్యప్ప శుక్రవారం ఆకస్మిక మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య అన్న కుమారుడు అయినటువంటి అయ్యప్ప మరణం సీపీఐ పార్టీకి తీరనిలోటు అన్నారు. 20 సంవత్సరాలుగా సీపీఐ సభ్యులుగా పార్టీ నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలోనూ చురుకుగా పాల్గొనేవాడు అన్నారు. రజక వృత్తిదారుల సమాఖ్య అనంత నగర అధ్యక్షులుగా కూడా 10సంవత్సరాలు ఆయన సేవలందించారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, పి.నారాయణస్వామి, నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు,పెద్దయ్య, తదితర నాయకులు తెలిపారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గుంతకల్లు: మండలంలోని నక్కన దొడ్డి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త ఈడిగ గోవిందు అకాల మరణం చెందారని తెలుసుకున్న గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామీ శుక్రవారం నక్కనదొడ్డి గ్రామానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, ఆయనకు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని మనో ధైర్యాన్ని కల్పిస్తూ 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, చిప్పగిరి ప్రతాప్, కౌన్సిలర్ ప్రభాకర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా మలేరియా అధికారి ఆదేశాలు మేరకు తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు డ్రై డే ఫ్రైడే వెరిఫై చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ వార్డు ఇంటిలో గల నీటి తొట్లను పరిశీలించి వార్డులోని ప్రజలకు డ్రై డే ఫ్రైడే గురించి అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం నీటి తొట్లను శుభ్రముగా కడుక్కొని ఒక గంట ఆరబెట్టిన తర్వాత నీటితో తొట్లను నింపుకోవాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. అనంతరం చుక్కలూరు ఫ్యాక్టరీలలో ఇంటింటికి వెళ్లి జ్వరం సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చు క్కలూరు సూపర్వైజర్ ఎంపీ నారాయణ, యాడికి రెండవ సచివాలయం ఆశా కార్యకర్తలు సులోచన, సుబ్బలక్ష్మి, ముస్కిన్ బి, సునీత పాల్గొన్నారు.

ఆలయ భూములు వేలం

విశాలాంధ్ర-పామిడి : పామిడి మండల పరిధిలోని వంకరాజుకాల్వ గ్రామంలో ఆంజనేయ, భైరవ, చెన్నకేశవ, దేవాలయములకు చెందిన వ్యవసాయ భూములను శనివారం ఉదయం 11 గంటలకు దేవాలయం ఆవరణంలో బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్టు దేవాదాయ శాఖ ఈవో కృష్ణయ్య ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు. రైతులు మూడు సంవత్సరాల పాటు భూములను ఆయాగ్రామాల రైతులు సాగు చేసుకోవచ్చని తెలిపారు.

వక్ఫ్ సవరణ బిల్లును ఉపహరించుకోవాలి

విశాలాంధ్ర-గార్లదిన్నె: మండల పరిధిలోని కల్లూరు లో ముస్లీములు వాక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా భారీగా తరలివచారు, కల్లూరులోని ఎస్బిఐ నుండి సంజీవరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ సాగింది, తరువాత సర్కిల్ వద్ద సమావేశమయి మత పెద్దలు ప్రశాంగించారు, మౌలానా దాదాఖలందర్ ప్రసంగిస్తూ ముస్లీములకు సంబందించిన వక్ఫాస్తుల కమిటీకి అన్య మాతస్థులను సభ్యులుగా చేర్చడం పై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టారు, తరువాత మదర్శ ఏముఫతవుల ఖురాన్ -మౌలానా ఫక్రుద్దీన్ ప్రసంగిస్తూ 1995 చట్టంలోని సెక్షన్ 107 ని తొలగిస్తూ తీసుకున్న నిర్ణయం ఖచ్చితంగా ముస్లీములను మోసాగించడమే అన్నారు. ఈ సమావేశంలో, మాజీ మండల కోప్షన్ మెంబర్లు,జామియా మూతవల్లి ఇస్మాయిలు, సెక్రెటరీ బాబా, మస్తాన్ దస్తగిరి, షేక్ష ఇతర మఅసజీద్‌ల పెద్దలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేద్దామని సిపిఐ బుక్కరాయసముద్రం పార్టీ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో ఈనెల 21, 22వ తేదీలలో జరిగే పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి.పెద్దయ్య ,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు వైఎల్.రామాంజినేయులు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తిరుపతయ్య, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శులు శ్రీనివాసరావు, చిన్నతిరుపతయ్య కార్యక్రమంలో సిపిఐ మండలకార్యవర్గ సభ్యులు సుభాహన్, నాగేంద్ర, సోమశేఖర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లు రద్దు చేయాలి

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్రంలోని వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు శాంతియుతంగా నల్ల బాండ్ ధరించి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జుమ్మా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముతవల్లి ఇక్బాల్ భాష మాట్లాడుతూ గతంలో రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఏవిధంగా అయితే వెనక్కి తీసుకుందో ఈ సవరణ బిల్లు కూడా వెనక్కి తీసుకునే వరకు దేశంలోని మైనారిటీలంతా ఏకమై కేంద్రంతో పోరాడుదాం అన్నారు. ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్న బిల్లును కేంద్ర ప్రభుత్వం తనంతట తానుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులందరికీ భాషా సప్లయర్స్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ర్యాలీ సందర్భంగా ఎస్సై సాగర్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు చేపట్టారు. ముస్లిం మత పెద్దలు, యువత, పాల్గొనారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూర్ గ్రామము నందు శ్రీ సుంకలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనసందర్భంగా దర్గా హొన్నూర్ మాజీ సర్పంచ్ వై కేశప్ప శుక్రవారం పాల్తూరు వారి కుటుంబ సభ్యులకు రూ.11,111 అందజేశారు. ఆ తల్లి అనుగ్రహం చల్లని దీవెనలు ఆశీర్వాదాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.

కష్టజీవుల పాదయాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర-అనంతపురం: ఉపాధి భృతిగా ప్రతికూలికి ఏడాదికి రూ.12 వేలు అందించాలని వివిధ డిమాండ్ల సాధన కోసం ఈనెల 21న కష్ట జీవుల పాదయాత్ర ను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.కేశవరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జనవరి 20 తేదీ నుంచి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు రూ.37 కోట్లు ఉన్న బకాయిలను చెల్లించాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో ఉన్న సమ్మర్ అలవెన్స్ 2021నవంబర్ నుంచి ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీ సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలన్నారు. 100 రోజులు పూర్తి చేసుకున్న ప్రతి కూలీకి పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 21న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కష్టజీవుల పాదయాత్రను స్థానిక నార్పల మండలం బండ్లపల్లి గ్రామం నుంచి ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈనెల 22న సాయంత్రం 4.30 గంటలకు కృష్ణ కళామందిర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ ఏఐసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, వ్యవసాయ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, పుట్టపర్తి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య పాల్గొంటారన్నారు.

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యన కష్టజీవుల పాదయాత్ర విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్ అన్నారు. సహాయ కార్యదర్శి చాపల రామాంజి, పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు, సూరి, రాజు, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని బాలాపురం గ్రామ పంచాయితీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలిస్తు కూలీల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి.పెద్దయ్య నియోజకవర్గం అధ్యక్షులు సి.పెద్దిరాజు, ఉపాధిపనులు పరిశీలన అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలుకు 10 వారా లు పని చేసిన కూల్లు ప్రభుత్వం ఇవ్వకపోతే ఏమి తిని బతకాలి, తక్షణమే పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

హక్కుల కోసం ఉద్యమిస్తాం : సీపీఐ

విశాలాంధ్ర - జరాయదుర్గం : రాయదుర్గం పట్టణం సిపిఐ మహాసభలు ఘనంగా వినాయక సర్కిల్ మీదుగా శాంతినగర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం షాదీ మహల్ వద్ద వంద సంవత్సరాలు పూర్తి ఆయన సందర్భంగా ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, రాయదుర్గం నియోజకవర్గం కార్యదర్శి నాగార్జున చేతుల మీదుగా ఘనంగా సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకి నిరంతరం ఉద్యమాలతో ప్రభుత్వాలపైన ఉవెత్తున్న పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా శ్రేయస్సు సిపిఐ బాటగా అనునిత్యం పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాల హక్కుల కోసం ఉద్యమిస్తూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘనత కేవలం సిపిఐ పార్టీకి చెందుతుందన్నారు.

నూతన కమిటీ : వాటిలో నూతన రాయదుర్గం పట్టణ కార్యదర్శి రవీంద్ర, సహాయ కార్యదర్శి శంకర్, 9మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. గుమ్మగట్ట మండలం కార్యదర్శిగా తిప్పేస్వామి, సహాయ కార్యదర్శిగా రామాంజనేయులు, 9మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ

కార్యక్రమంలో రాయదుర్గం తాలూక కార్యదర్శి నాగార్జున, ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హనుమంతు, కోట్రేష్, మొలకమ్మురు తాలూకా కార్యదర్శి జాఫర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజినేయులు, రాయదుర్గం మండల కార్యాలయం దుర్గన్న, కణేకల్లు మండల కార్యదర్శి గౌస్పిరా, హీరేహాల్ మండల కార్యదర్శి హనుమంతు, ఏపీ రైతు సంఘం ఉప జిల్లా అధ్యక్షులు సర్మాస్, రాయదుర్గం నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి, మహిళా సమైక్య అధ్యక్షురాలు అబుదాబి, సయ కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజు, గ్రామాల మండలాల ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

విశాలాంధ్ర-అనంతపురం: కర్మాగారం పరిసర ప్రాంతాల్లో ఆయిల్ తో నిండినటువంటి గుడ్డలు, చెత్త చెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవ కార్యక్రమంలో బాగంగా అనంతపురం జిల్లాలోని సప్తగిరి క్యాంపర్ ప్రైవేట్ లిమిటెడ్, లోలురు, గార్లదిన్నె మండలం నందు సప్తగిరి క్యాంపర్ ఉపాధ్యక్షుడు యూ. ఎండీ. హనీఫ్ సహకారంతో జిల్లా అగ్నిమాపక అధికారి వి. శ్రీనివాస్ రెడ్డి,సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కే.పీ.లింగమయ్య ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద నివారణ చర్యలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్నిమాపక అధికారులు కార్మికులకు తెలియజేస్తూ అగ్ని ప్రమాదం జరిగిన ఎడల దానిని ఎటువంటి పరికరములతో ఆర్పవలెను అని అలాగే ఆస్తి నష్టము మరియు ప్రాణ నష్టము జరగకుండా ఏ విధంగా కాపాడుకోవలెను స్పృహ కోల్పోయిన వ్యకులను ఎటువంటి పద్ధతులలో వారిని రక్షించవలెను అని తెలుపుతూ అగ్ని ప్రమాదం జరిగిన యెడల ఇచ్చట ఉన్న పరికరాలు హైడ్రేట్ ద్వారా హొజుల ద్వారా వాటర్‌ను ఎలా స్ప్రే చేయవలెను జెట్ రూపంలో ఎలా కొట్టవలెను అని డెమో చేసి చూపించడమైనది. గ్యాస్ ఫైర్ జరిగిన ఎడల ఆయిల్ ఫైర్స్ జరిగిన ఎడల ఏ విధంగా అప్రమత్తతతో ఉండి సి ఓ 2 లాంటి పరికరాలతో ప్రమాదము పెద్దగా కాకుండా చిన్న స్థాయిలో ఉన్నప్పుడే ఏ విధంగా ఆర్పుకోవలెను అనే మెలకువలు డెమో ద్వారా చేసి చూపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్. రమేష్ కుమార్ రెడ్డి, జి.గోవిందరాజులు, ఎస్. రామయ్య, కే . కృష్ణ కుమార్,బి.మదన్మోహన్ రెడ్డి, పి.సంజీవ రాయుడు, ఈ.ఈరేష్ గౌడ్, బి.రాఘవేంద్ర, బి.పెంచలయ్య, వై. ఓబిరెడ్డి, ఏ.వంశీకృష్ణ, బి.అంకిరెడ్డి, సి. మధుసూదన, ఎం. రమేష్, ఎస్.అక్బర్ బాషా, బి.మనోహర్ జి.శివన్న, ఎం.బాల వెంకటయ్య, కే .తిరుపాలు, బి. రవి,డి.శివతేజ, డి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణంలోని పి.కొండాపురం గ్రామ వైసిపి కార్యకర్త జంగాల నరసింహుడు బైక్ యాక్సిడెంట్ జరగ డంతో జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స చేయించుకొని. తన నివాసంలో బెడ్ రెస్ట్ తీసుకుంటున్న నరసింహ ఇంటికి వెళ్లి వైయస్సార్ నైరుతి రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రధాన కార్యదర్శి సుధాకర్, మాజీ కౌన్సిలర్ రాజు, నాగేష్, ఎస్సి సెల్ శీనా,బోయ రమణ, ఎల్లప్ప, కొండాపురం రామాంజి, కొండాపురం సూరి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం

విశాలాంధ్ర-పామిడి: ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర కేబినెట్ ఆమోదంతో హర్షం వ్యక్తం చేసిన టిడిపి దళిత నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు శుక్రవారం ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత 30 సంవత్సరములుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఉమ్మడి రాష్ట్రంలోనే మొదలు. పెట్టిన ఈ పోరాటానికి 2001 అనే మా ముఖ్యమంత్రి) చంద్రబాబు నాయుడు దళితులందరికీ న్యాయం చేయాలనే దృఢ సంకల్పంతో అప్పట్లోనే ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఏ బి సి డి రిజర్వేషన్లు అమలయ్యేలా చేశారు. ఆ తరువాత జరిగిన పరిణామాలలో సుప్రీం కోర్టులో వర్గీకరణను వ్యతిరేకిస్తూ వేసిన కేసువల్ల ఇది ఆగిపోయిందని అన్నారు.

బీసీఐ కో-ఛైర్మన్ దాడిపై ఖండన

బి ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్, ఆలూరు రామిరెడ్డి

విశాలాంధ్ర - అనంతపురం క్రైం: బెంగళూరులోని తన చేంబర్‌లో కేసులను అధ్యయనం చేస్తూ, విధి నిర్వహణలో ఉన్న సమయంలో ఒక కక్షిదారుడు చేంబర్‌లోకి ప్రవేశించి రాడ్లతో దాడి చేసిన ఘటన తీవ్రంగా కలచివేసిందనీ,ఈ క్రూరమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఆలూరు రామి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో న్యాయవాదుల అత్యున్నత స్టాట్యుటరీ సంస్థ అయిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కో-ఛైర్మన్‌గా ఉన్న ఒక సీనియర్ అడ్వకేట్‌పై ఇలాంటి ఘటన చోటుచేసుకుంటే, సాధారణ న్యాయవాదుల భద్రతపై ఎంతటి ప్రమాదం ఉందో స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై ఒక సవాల్‌గా భావించాలన్నారు. ఈ నేపథ్యంలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించడం అత్యవసరం అని డిమాండ్ చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సమర్పించిన అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్‌ను తక్షణమే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూసేందుకు, ఈ దాడికి బాధ్యుడైన వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: దేశంలో ఏ పార్టీలో లేని విధంగా టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున తెలిపారు. శుక్రవారం మం డల పరిధి ఉద్యహల్, బొమ్మనహల్ లో పార్టీ కార్యకర్తలు, నేతలకు ఆయన పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు దిశానిర్దేశంలో యువనేత నారా లోకేశ్ పార్టీలో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేశారన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలిచేలా చర్యలుతీసుకుంటున్నారన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతిఒక్కరికీ రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నేతలు మాజీ మార్కెట్ డైరెక్టర్ నాగరాజు, సొల్లాపురం బాబు, నవీన్, సంగప్ప, డీలర్ తిప్పేస్వామి, సైకిల్ షాప్ హనుమలు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ళు అరెస్ట్

విశాలాంధ్ర-గుత్తి: మండలం రజాపురం గ్రామ సమీపంలోని పంట పొలాలలో పేకాట స్థావరంపై శుక్రవారం సీఐ వెంకటేశ్వర్లు తమ పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు చేశారు. పేకాట ఆడుతున్నారని తమకు రాబడిన సమాచారం మేరకు సీఐ సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించామన్నారు. ఐదు మంది పేకాట రాయులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.17వేల నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్టిసి డిపోలో పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. అగ్నిమాపక కేంద్రం అధికారి భీమ లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంకులలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మంటలను ఆర్పటంలో మెలకువలను, మంటల్లో చిక్కుకున్నప్పుడు తప్పించుకునే విధానాలపై అవగాహన కల్పించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 19, ఏప్రిల్ 2025

గుక్కెడు నీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు

విశాలాంధ్ర-పెనుకొండ: సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో తిమ్మాపురం ఇందిరమ్మ కాలనీలో నీళ్ళు రావడం లేదు అని గత నెల క్రితం నగర పంచాయతీ కమిషనర్ సతీష్ కుమార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కమిషనర్ స్పందిస్తూ తాత్కాలికంగా వాటర్ ట్యాంకు పంపడం జరిగింది వారంలో పరిష్కారం చేస్తాను అని హామీ ఇచ్చారు. కానీ సమస్య పరిష్కారం కాకపోవడంతో శుక్రవారం కాళీ బిందెలతో మహిళలు సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమేష్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వెంక టేష్, ఆధ్వర్యంలో అనంతపురం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అక్కడికి కౌన్సిలర్ గిరి, టిడిపి నాయకులు దత్త రెడ్డి వచ్చి మంత్రి సవితమ్మ, దృష్టికి తీసుకెళ్లి అధికారు లతో మాట్లాడి తాగునీటి సమస్య పరిష్కారం చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

గిరిజనుల భూ సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-మడకశిర : ముదిగుబ్బ మండలానికి చెందిన అదవిబ్రాహ్మణపల్లి తాండ గిరిజనుల భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సత్యజాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు శుక్రవారం గుండుమలలో వినతి పత్రాన్ని అందించారు. గిరిజనులకు అన్యాయం జరిగిందన్న విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, వేమయ్య యాదవతో కలిసి బ్రాహ్మణపల్లి తాండవాసులతో కలిసి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నామన్నారు.ప్రస్తుతం బిజెపి నాయకుడిగా చలామణి అవుతున్న ఆదినారాయణ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎంపీపీగా,టిడిపి నాయకుడిగా, కాంగ్రెస్ నాయకుడిగా ఇలా చెప్పుకుంటూ పోతే ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుడిగా చాలామంది అవుతూ తాండ గిరిజనులు మరియు పేదల రక్తాన్ని పిలుస్తూ గిరిజనులకు చెందిన వందల ఎకరాలను తన కబంధ హస్తాలలోకి చేర్చుకున్నాడు. ఇంతటితో ఆగకుండా కాల్ చేసిన భూములకు తన పేరిట బ్యాంకుల నుండి రుణాలను సైతం తీసుకొని గిరిజనులకు అందవలసిన సొమ్మును జలగలా వారి రక్తాన్ని పీల్చుకున్నారని ఆదినారాయణ గురించి అతని అవినీతి గురించి మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కు పూస గుచ్చినట్లు వివరించారు. దీనిపై విచారణ జరిపి 50ఎకరాలు కబ్జా జరిగిందని తేలినా కూడా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మాకు విస్మయానికి గురి చేస్తుందని దీనిపై వెంటనే విచారణ జరిపించి అతనిపై చర్యలు తీసుకొని, తండా గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సైతం ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్ జి పవిత్ర,ధర్మవరం సిపిఐ కార్యదర్శి మధు,జిల్లా రైతు సంఘం నాయకుడు అంకే ఆదినారాయణ, సికెపల్లి సిపిఐ మండల కార్యదర్శి రాము,రైతు సంఘం కార్యదర్శి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర - గుడిబండ : మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ, రొల్ల, అగలి, అమరాపురం, మడకశిర మండలాలలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ల శంకుస్థాపనకు విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ పర్యటించిన సందర్భంగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రావాల్సినటువంటి వేతన సవరణ జరిగినటువంటి ఏరియర్స్ త్వరగా ఇప్పించాలని విద్యుత్ కార్మికుల యూనియన్ రాష్ట్ర కమిటీ తరుపున శుక్రవారం మడకశిరలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టపాటి రవి కుమార్ కలిసి రాష్ట్రంలో విద్యుత్ రంగంలో పనిచేస్తున్న 26వేలకు పైబడి ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి చర్చించి త్వరగా పరిష్కరించమని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగార్జున, డిస్కౌంట్ సెక్రెటరీ అమర్నాథ్ రెడ్డి, స్టేట్ కమ్యూనికేషన్ సెక్రెటరీ కేజీ వెంకటేష్, డివిజన్ ప్రెసిడెంట్ హరి ప్రసాద్ నాయక్, సబ్ డివిజన్ కన్వీనర్ నరసింహ మూర్తి, సెక్రెటరీ రవి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని తిరస్కరించినా బుద్ధి రాలేదు..

విశాలాంధ్ర-పెనుకొండ: అవినీతి అంటే వైసీపీ అని గత ఐదేళ్లలో అవినీతి పాలన జరిగిందని అందుకే ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని తిరస్కరించారని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మంత్రి మడకశిర వెళ్తూ పెనుకొండలో మంత్రి సత్య కుమార్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి గోశాల ఘటనపై వైసీపీ పార్టీ రాద్ధాంతం చేస్తుందని ముఖ్యంగా వైసిపి పార్టీకి చెందిన కొందరు నాయకులు సవాళ్లు విసిరి ఇంటి దగ్గర ధర్నాలు చేయడం ఏంటని, ఈవో 64 గోవులు మృతి చెందడంపై ప్రెస్ మీట్ పెట్టి వివరించిన వైసీపీ పార్టీకి బుద్ధి రాలేదని ఏదో చేయాలని వీరు చేసిన అవినీతి బాగోతం ఎక్కడ బయటపడుతుందోనని రాద్ధాంతం తప్ప వైసిపి ఉనికిని చాటుకోవడం కోసం తప్ప ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు ఏవి చేయలేదన్నారు. త్వరలోనే నిలిచిపోయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణపు పనులను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు.

నూతన అఓపా అధ్యక్షుడు నియామకం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని అవోపా యూనిట్ కార్యాలయము, విజయలక్ష్మి ఆయుర్వేద క్లినిక్ లో నూతన కమిటీ ఎంపిక జరిగింది. ఈ కమిటీలో నూతన అధ్యక్షునిగా ఇనుగూరు సుజన్ కుమార్ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జ్ అన్నా లక్ష్మీనారాయణ ,ధర్మవరం యూనిట్ అధ్యక్షులు డాక్టర్ సిబా నగేష్ గుప్తా మాట్లాడుతూ అవోపా కమిటీ అభివృద్ధికి నూతన అధ్యక్షులు కృషి ఎంతో అవసరం ఉందని తెలిపారు. ఈ కమిటీ 2025-2027 వరకు కొనసాగుతుందని తెలిపారు. తదుపరి విలువైన వ్యక్తిగత సలహాలను ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకుమాను హరి, ఓవి. ప్రసాద్, జీఎస్టీ అకౌంటెంట్ ప్రసాద్, ఫార్మసిస్ట్ భాస్కర్, హేమంత్ కుమార్, డాక్టర్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరం: అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అగ్నిమాపక ప్రమాదాలు వాటి నివారణ పై పెట్రోల్ బంక్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అగ్నిమాపక అధికారి యు.రాజు తెలిపారు. ఈ సందర్భంగా నాలుగవ రోజు అగ్నిమాపక అధికారి రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ బంకు, మామిళ్ళపల్లి క్రాస్ సమీపంలో గల కెఎఫ్సి ఫుడ్ ప్లాజా నందు నందు అగ్ని ప్రమాదాల నివారణ లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డెమో ద్వారా చూపించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్యాస్ ఉపయోగములు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి, ప్రమాద నివారణ గూర్చి తెలిపారు. అనంతరం పెట్రోల్ బంక్ సిబ్బందికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే పట్టణ అగ్నిమాపక కేంద్రానికి గాని101కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

కన్వీనర్‌ను పరామర్శించిన వైసీ గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-మడకశిర : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైస్సార్సీపీ రోళ్ల మండలం కన్వీనర్ నరసింహారెడ్డిని ప్రముఖ న్యాయవాది మరియు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. తుమకూరు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న నరసింహ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని త్వరగా కోలుకుంటారని నరసింహ రెడ్డి కి ధైర్యం చెప్పారు. హాస్పిటల్ కి వెళ్లిన వారిలో నాగభూషణ రెడ్డి తదితరులు వున్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్లు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రులు

విశాలాంధ్ర - గుడిబండ : గుడిబండ మండల పరిధిలోని కె.కె.పాళ్యం గ్రామ సమీపంలో నిర్మించబోయే విద్యుత్ ఉపకేంద్రానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత,ఎంపి పార్థసారథి, ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోఓల్టేజీ తో రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని విద్యుత్ సబ్ స్టేషన్ లను మంజూరు చేసిందని, విద్యుత్ ఉపకేంద్రాన్ని త్వరితగతిన పూర్తి చేసి లోఓల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని రంగనపల్లి గ్రామంలో మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గంలో మంత్రులు సుడిగాలి పర్యటన చేసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు, ఇందులో భాగంగా రొళ్ల మండలంలోని రంగనపల్లి గ్రామంలో 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ కు శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు,గొట్టిపాటి రవికుమార్,రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్,బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ,ఎంపీ పార్థసారథిలు హాజరై శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,సర్పంచ్ అనిత,ఎంపీపీ కవిత విజయరంగే గౌడు,తహసీల్దార్ షేక్షావలి ఎంపీడీవో రామారావు విద్యుత్ శాఖ ఏఈ నిజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అగళి : మండల పరిదిలోని ఇనగాలూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి గొడ్డిపాటి రవికుమార్, ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ మంత్రి సవితమ్మలు ప్రారంభించారు. ఈసందర్భంగా రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఉద్దేశంతో రైతుల సౌకర్యార్థం కోసం ప్రతి పంచాయతీలో సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇందులో భాగంగానే అగలి మండలం ఇనుగులూరు గ్రామంలో సబ్‌స్టేషన్ను ప్రారంభించడం జరిగిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఎంపీ పార్థసారథి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. అగలి మండలంలోని ఇనుగులూరు గ్రామములో శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండమాల తిప్పేస్వామి, విద్యుత్ ఈ ఈ సురేంద్ర, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనం కోసం బీసీలు ఐక్యతను చాటుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: హక్కుల సాధనం కోసం బీసీలు అందరూ ఐక్యతను చాటుకోవాలని, అప్పుడే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోలా ఫంక్షన్ హాల్ లో మహిళ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమితులైన సంకారపు జయశ్రీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, రాష్ట్రంలో బిసి సంఘము యొక్క ప్రాధాన్యతను వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మంత్రితోపాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు, విశ్రాంత ఐపీఎస్ ఆఫీసర్ చిరంజీవి, జిల్లా అధ్యక్షులు నామాల శంకర్, రాష్ట్ర నాయకులు క్రాంతి కుమార్, ఏపీ స్వీట్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు పరీక్ష సుధాకర్ తదితరులు హాజరు కావడం జరిగింది. తొలుత జ్యోతి ప్రజలను చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హక్కులపై పోరాట ప్రతిభను చైతన్య పరచాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని తెలిపారు. ఐక్యంగా ఉన్నప్పుడే ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి సంఖ్యాబలం పెంచుకునే అవకాశం ఉంటుంది అని వారు స్పష్టం చేశారు. చట్టసభల్లో బీసీల గురించి ప్రస్తావించిన మహనీయుడు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు అని వారు గుర్తు చేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదార పట్టించింది వైసిపి ప్రభుత్వమేనని వారు దుయ్యబట్టారు. బీసీల పిల్లలను సాధ్యమైనంత వరకు ఉన్నత చదువులు చదివించాలని అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.బీసీలు రాజకీయాల్లో రాణించాలని వారు పిలుపునిచ్చారు. ఇలాంటి సభలు అప్పుడప్పుడు నిర్వహించి బీసీ సంఘం ఐక్యతను చాటాలని తెలిపారు. రాష్ట్ర బీసీ సంఘం మహిళ అధ్యక్షురాలుగా సంకారపు జయ శ్రీ ఎంపిక కావడం సంతోషిస్తూ వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కీర్తిశేషులు ఎన్టీ రామారావు 33 శాతము రిజర్వేషన్ కల్పించిన ఘనత వారిదే అని తెలిపారు. పోరాటాలు కొద్దికొద్దిగా ఆత్మస్థైర్యాన్ని ఇస్తాయని తెలిపారు. బీసీలంతా ఏకమైతే నే ఏ సమస్యనైనా తప్పక సాధించుకోగలుగుతామని తెలిపారు. నాయకులు గిర్రాజరవి, పోలా ప్రభాకర్, డాక్టర్ వివేక్ కుల్లాయప్ప, గుడ్డు మరి ఆదినారాయణ యాదవ్ ముత్తుకూరు బీబీ, నాగూర్ హుస్సేన్‌తో పాటు వందలాదిమంది నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ సాధికారిక సారధి ప్రక్రియను వెంటనే పూర్తి చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గంలో టీడీపీ నేతృత్వంలో నియామకం జరుగుతున్న కుటుంబ సాధికారిక సారథి ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ధర్మవరం నియోజకవర్గ అబ్జర్వర్ నాగేంద్రప్రసాద్ తెలిపారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలుమేరకు ధర్మవరం నియోజకవర్గ అబ్జర్వర్ నాగేంద్రప్రసాద్ పట్టణ టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో ఏస్థాయిలో పదవులు పొందాలన్నా అదేవిధంగా నామినేటెడ్ పదవులు పొందాలన్నా కచ్చితంగా కుటుంబ సాధికారిక సారథిగానమోదు అయి ఉండాలని తెలిపారు. ఈనెల 24వ తారీఖు లోపల కుటుంబ సాధికారిక సారథి ప్రక్రియను ధర్మవరం నియోజకవర్గంలో పూర్తిచేయాలని తెలిపారు. అనంతరం గ్రామ,వార్డు, మండల,నియోజకవర్గ, పార్లమెంటు,రాష్ట్ర స్థాయిలో కమిటీలు వేయడం జరుగుతుందని, పార్టీకి కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీ కమిటీ లలోను,నామినేట్ పదవుల్లోనూ అవకాశం లభిస్తుందని వారు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ....నియోజకవర్గ వ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రులలో పలు వ్యాధులతో చికిత్స పొందిన ముగ్గురికి రూ"లు 94,398 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను నాగేంద్రప్రసాద్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా నియోజకవర్గ అబ్జర్వర్ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎంతోమంది అభాగ్యులు సకాలంలో చికిత్స పొందలేక ప్రైవేట్ ఆస్పత్రిలలో అప్పులు చేసి , ఖర్చు పెట్టుకున్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉందని ఆయన అన్నారు. పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ చింతలపల్లి మహేష్ చౌదరి,రాష్ట్ర కార్యదర్శి, సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య,పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, రూరల్ అధ్యక్షుడు లక్ష్మన్న, ముదిగుబ్బ మండల నాయకుడు తుమ్మల మనోహర,తెదేపా సీనియర్ నాయకులు ఫణికుమార్, రాళ్లపల్లి షరీఫ్, మాజీ జడ్పిటిసి రామాంజనేయులు, పెద్దన్న,శ్రీనివాసులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాటు సారాపై దాడులు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల ధర్మవరం మండలంలోని నేలకోట తండా ఓబుల్ నాయన పల్లి తండా గ్రామాలలో నాటు సారాయిపై ధర్మవరం ఎక్సైజ్ సిఐ చంద్రమణి దాడులను నిర్వహించారు. ఈ దాడులలో నేలకోట తండాలో కత్రోత్ దుంది భాయ్ అనే మహిళ దగ్గర రెండు లీటర్ల నాటు సారాయి దొరకడంతో ఆమెపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపడం జరిగిందని సీఐ తెలిపారు. అదేవిధంగా ఓబులాయనపల్లి తండా కొండ ప్రాంతంలో 120 లీటర్ల నాటు సారాయి తయారీకి ఉపయోగపడే పులియబెట్టిన వాసులు ధ్వంసం చేసి ఓబులాయనిపల్లికి చెందిన కిరణ్ నాయకులు ఇన్వాల్వ్ చేసి కేసు కట్టడం జరిగిందని తెలిపారు. అలాగే గ్రామాలలో ప్రజలకు నాటు సారా పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. నాటు సారాను తయారు చేయడం అమ్మడం కూడా చట్టరీత్యా నేరమని వారికి తెలుపుతూ హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎక్సైజ్ చూపెట్టెంట్ గోవిందా నాయక్, అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, పుట్టపర్తి ఈఎస్టిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్, సికెపల్లి ఎక్సైజ్ చప్పిన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ చాంద్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం క్షుద్రపూజలు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలోని గౌకనపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం క్షుద్ర పూజలు చేశారని అదే గ్రామానికి చెందిన బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా పేర్కొన్నారు. పాఠశాల ఉన్న ప్రాంతంలో గతంలో శ్రీకృష్ణదేవరాయలు కోట కట్టించారని,ఈ కోట గౌతాపూరిపట్టణంగా వెలుగొందిందని,సామంతులు ఇక్కడి నుండి పరిపాలన సాగించేవారని గ్రామస్తులు తెలిపారు. దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం ఇళ్ల నిర్మాణాలకు త్రవ్వకాలు చేపట్టినప్పుడు సొరంగ మార్గాలు బయటపడాయని, ఇనుప కుండ, కోట రక్షణకు ఉపయోగించే బరిసె,ఖడ్గం బయటపడ్డాయని తెలిపారు. ఈ గ్రామం చెరువు కట్టపై పురాతన దుర్గమ్మ గుడి,శివాలయం ఉన్నదని,గుప్త నిధుల కోసమే ఈ క్షుద్ర పూజలు చేసివుంటారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఈ రకమైన పూజలు చేసిన ఆనవాళ్లు కనిపించాయని తెలిపారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - హిందూపురం : కడపలో ఈనెల 26, 27, 28 తేదీల లో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని, పట్టణంలోని బాల యేసు డిగ్రీ కళాశాల నందు కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. నరసింహమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ విద్యార్థులకు హామీలు ఇచ్చి ఎనిమిది నెలల గడుస్తున్న హామీలు అమలు చేయకుండా గాలికి వదిలేసారని మండిపడ్డారు. జీవో నెంబర్ 77పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ప్రతి విద్యార్థికి తల్లికి వందనం హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, అమర్నాథ్, సతీష్, అభిరాం, ప్రభాకర్, సతీష్, గౌతమ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గిన్నీస్ రికార్డ్ విజేతలకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయం లో ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ ధర్మవరం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమల బాలాజీ రామ లాలిత్య శిష్య బృందం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో 2023 లో జరిగిన కూచిపూడి మహా బృంద నాట్యం లో పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించిన 12 మందికి మంత్రి వారి చేతుల మీదుగా అందరికి గిన్నీస్ సర్టిఫికెట్స్, మెడల్స్,అందచేసి శాలువాలు కప్పి అందరినీ సన్మానించారు.గురువు బాబు బాలాజీనీ వారి కృషిని కొనియాడారు. 12 మంది వారి సమక్షంలో కూచిపూడి ఝనుత శబ్దం అనే నాట్యాన్ని ప్రదర్శించారు. నాట్యం చేసిన కళాకారులను ఎంతగానో ప్రశంసించారు.మీ వల్ల ధర్మవరం నియోజక వర్గంకి మంచి పేరు,గుర్తింపు వచ్చిందని ప్రశంసించి, భవిష్యత్తులో ఇంకా మంచి అవకాశాలు కల్పిస్తానని ఆశీర్వదించారు. ఇంతటి మహా అవకాశం ఇచ్చి తమ శిష్యులను సన్మానించి నందుకు గురువు బాబు బాలాజీ, రామ లాలిత్య తమ ఆనందాన్ని, మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్, గిర్రాజ్ నగేష్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, వీర నారప్ప, చిగిచెర్ల ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక విద్యుత్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓ.శివరాములు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు మార్కెట్ యార్డ్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణ నందు ఈనెల 21వ తేదీ సోమవారం ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు ప్రత్యేక విద్యుత్ అదాలతో నిర్వహిస్తున్నట్లు పుట్టపర్తి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ డివిజన్ అధికారి ఓ. శివ రాములు, ధర్మవరం డివిజన్ ఏడి లక్ష్మీ నరసింహ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికగా ఈ అదాలతో నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యులు రామ్మోహన్రావు, సాంకేతిక సభ్యులు అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి హాజరవుతున్నట్లు తెలిపారు. నివేదికలో ధర్మవరం డివిజన్ పరిధిలో వినియోగదారుల యొక్క పరిష్కారం కానీ సమస్యలను రాతపూర్వకంగా ఫిర్యాదు ద్వారా తెలియజేయాలని తెలిపారు. అనంతరం వారి సమస్యలను విచారణ జరిపి అప్పటికప్పుడే పరిష్కరించబడుతుందని తెలిపారు. కావున ధర్మవరం ప్రజలు ఈ ప్రత్యేక విద్యుత్ అదాలతో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 19, ఏప్రిల్ 2025

అన్నదాతలను విస్మరించి కార్పొరేట్లకు భూములా..?

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల పరిధిలోని మర్రికొమ్మదిన్నె పంచాయతీలో చేపట్టబోతున్న సోలార్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి భూములిస్తే వ్యవసాయం,పశుపోషణకు భూములు లేక రైతులు,ప్రజలు గ్రామాలు వదిలి వేరే ప్రాంతాలకు వలస పోవాల్సివస్తుందని ఏపీ రైతు సంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జౌకల గ్రామంలో సోలార్ పవర్ ప్రాజెక్టు వలన జరిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సాగు చేసు కుంటున్న రైతులకు భూ హక్కులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని,కార్పొరేట్లకు ఎనలేని ప్రేమ చూపిస్తున్న ప్రభుత్వాలు అన్నదాతలను విస్మరించారని తెలిపారు. గతంలో ఈ ప్రభుత్వ భూములకు పట్టాలిస్తామని లక్షలాది రూపాయలు దండుకున్నారని రైతులు బాబా ఫకృద్దీన్,వేముల రామచంద్ర నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఇక్కడి రైతులు తాతల ముత్తాతల కాలం నుంచి సాగుకు అనుకూల యోగ్యమైన భూములుగా మలచుకున్నారని,వ్యవసాయం పై ఆధారపడి జీవించుచున్న కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు, అధికారులు రైతులను నట్టేట ముంచుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీతనంగా పని చేయాల్సింది పోయి అదానీ,అంబానీ లాంటి కార్పొరేట్లకు ఏజెంట్లుగా పని చేస్తున్నారని విమర్శించారు. జౌకల గ్రామంలో కొంతమంది రైతులు బోర్లు వేసుకుని పంటలు పండిస్తున్నారని, అలాంటి రైతులకు భూ హక్కులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏడు సార్లు భూ పంపిణీ కార్యక్రమం చేపట్టినా కూడా ఈ ప్రాంత వాసులకు భూహక్కులు కల్పించడంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారన్నారు. రైతులకు ఏపీ రైతు సంఘం,జిల్లా రైతు సంఘం అండగా నిలిచి న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన పోరాటాలు ఉదృతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు హరి,కార్యదర్శి,జంగాలపల్లి పెద్దన్న, వివిధ మండల కార్యదర్శులు రామకృష్ణ,శంకర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,శివన్న, కదిరప్ప,శ్రీరాములు,ఫక్రుద్దీన్,వెంకటస్వామి,రాజారెడ్డి,నాగిరెడ్డి ,నాగరాజు తదితర నాయకులు,రైతులు పాల్గొన్నారు.

ల్యాప్ టాప్‌లు పంపిణీ చేసిన ట్రస్ట్ చైర్మన్ సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ : రొద్దం మండలం శ్యాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గొల్ల రాము,కుమార్తె మానస ప్రకాశం జిల్లా మార్కాపురంలో బీటెక్ చదువుతున్నారు. రొద్దం మండలం దందేపల్లి గ్రామనికి చెందిన అంజినప్ప కుమార్తె పూర్ణిమ బీటెక్ చదువుతున్నారు. కళాశాలలో తన విద్యాభ్యాసానికి ల్యాప్‌టాప్ అవసరమై కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత లేక మంత్రి సవితమ్మని ఆశ్రయించడంతో అమ్మాయిలకి తన సొంత నిధులతో ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి ఒక లాప్ టాప్‌ను కొనివ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ ఇద్దరు విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు మంత్రి సవితమ్మకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులో ఉన్న అగాపే ప్రార్థన మందిరంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆగాపే మందిరంలో భక్తులు ప్రార్థనలకు హాజరయ్యారు. 2025 సంవత్సరాల కిందట ఏసుక్రీస్తు ప్రభువులవారు మానవ పాప పరిహా రార్థమై సిలువ మరణం పొంది మానవులకి పాప విమోచన కలిగించారు. ఆయన శాంతమూర్తి, త్యాగశీలి, కరుణామూర్తి అని ప్రపంచమంతటా గుడ్ ఫ్రైడేనీ అనగా శుభశుక్రవారమని ఎంతో ఘనంగా జరుపుకుంటారనీ ఏసుక్రీస్తు గొప్పతనాన్ని చాటించారు. ఫాదర్ బత్తల ప్రసాద్ చక్కటి బోధను బోధించి, వచ్చినవంటి భక్తులకు ప్రత్యేకమైన ప్రార్థనలు చేసి, ఎంతో వైభవముగా గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

విశాలాంధ్ర-ఉరవకొండ: క్రీస్తు అనగానే క్షమ, కరుణ గుణాలు ప్రతి ఒక్కరికి గుర్తుకు వస్తాయని, లోకంలోని పాపులను పరిశుద్ధులు చేసేందుకు, వారికి క్రమను అందించేందుకు కరుణామయుడైన ఏసుక్రీస్తు శిలువ పై తన ప్రాణాలను బలిపెట్టిన రోజే గుడ్డే అని ఉరవకొండ సీఎస్ఐ చర్చి ఫాస్టర్ ప్రమీలా జోసఫ్, ప్రత్యేక ప్రసంగీకులు జగదీష్ తెలిపారు. శుక్రవారం స్థానిక సీఎస్ఐ చర్చితో పాటు మండల వ్యాప్తంగా అన్నీ చర్చిల్లో శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా ఫాస్టర్లు మాట్లాడుతూ దయామయుడైన క్రీస్తు శిలువ పై చిందించిన రక్తం మానవాళిక శుభాలను చేకూర్చిందన్నారు. అనంతరం ప్రత్యేక భజనలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి సభ్యులు షాహిన్, సాకేభాస్కర్, భాస్కర్బాబు. లాలు. రాజేశ్వరీ, ప్రసాద్, దావీదు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు చర్చిలలో క్రైస్తవులు గ్రూప్ ఫ్రైడే పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి చర్చిలో కూడా ప్రత్యేక ప్రార్ధనలు చేసి గుడ్ ఫ్రైడే యొక్క ప్రాధాన్యతను గూర్చి క్రైస్తవులకు వివరించారు. ఇందులో భాగంగా ఎర్రగుంటలోని హెూలీ లైట్ చర్చిలో పాస్టర్ మల్లెల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా యేసయ్య సిలువ ధ్యానం ఆరాధనను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ లోక రక్షకుడు యేసయ్య అని సిలువ మరణ యజ్ఞ యాగము ద్వారా సర్వమాణావళి పాప ప్రాయశ్చిత్తం జరిగించానని వారు బోధించారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో క్రైస్తవ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

నూతన దర్గా కమిటీ అధ్యక్షులుగా మాణిక్యం బాబా

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల కేంద్రమైన కొత్తచెరువులోని హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి దర్గా నూతన కమిటీని ఆమోదిస్తూ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని కొత్తచెరువు మాజీ సర్పంచ్ మణిక్యం బాబాకు ఉత్తర్వులు అందించారు. దర్గా కమిటీ నూతన అధ్యక్షులుగా మాణిక్యం బాబా ఫక్రుద్దీన్, ఉపాధ్యక్షులుగా జగరాజుపల్లి అబ్దుల్ షఫీ, కార్యదర్శిగా ముంటిమడుగు ఇమాంసాబ్, కోశాధికారిగా సయ్యద్ అన్వర్ లతోపాటు కార్యవర్గ సభ్యులుగా రోషన్ సాబ్, నబి రసూల్, ఏజాజ్, బద్వేల్ షర్ఫుద్దీన్ , సలీం ఖాన్ లో ఎంపికయ్యారు. నూతన కమిటీ ఏర్పాటు పట్ల కొత్తచెరువు గ్రామ ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజారోగ్యానికే తొలి ప్రాధాన్యత

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నామని, ప్రజాసమస్యలపై తక్షణమే స్పందిస్తూ పరిష్కరింపజేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రిగారు పంపిణీ చేశారు.మంత్రివర్యులు మాట్లాడుతూ పేదలు, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యం బారిన పడినప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులు మేము గమనిస్తున్నాం అని తెలిపారు.. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు రూ. 1.95 కోట్లకు పైగా, తాజాగా మరో రూ. 42 లక్షలు కలిపి మొత్తం రూ. 2.37 కోట్లు ప్రజలకు అందించటం జరిగింది అని తెలిపారు. ఇది గత 10నెలల్లో అభివృద్ధి పథంలో సాధించిన మైలురాయి అని, పేదలకు ఉచితంగా, నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ముందస్తుగా ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ప్రోత్సహించడమే మా లక్ష్యం అని స్పష్టం చేశారు. అలాగే, లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా కూడా నిధుల మంజూరును వేగవంతం చేస్తున్నాం అని, మా సేవలో, మతం, కులం, రాజకీయ పార్టీలకు సంబంధం లేదు అని తెలిపారు. ప్రజల అవసరాలే మాకు ప్రాముఖ్యం అని, పేదలు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, తక్షణమే మా కార్యాలయాన్ని సంప్రదించగలరు అని తెలిపారు. రెవెన్యూ సమస్యల విషయంలో రాష్ట్ర స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి అని, భూముల పేరు మార్పులు, వెబ్‌ల్యాండ్ సమస్యలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉన్నాం అని తెలిపారు. పరిష్కారానికి సమయం పట్టవచ్చు, తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తాం అని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని,28 మంది మెరిట్ విద్యార్థులకు ఉచితంగా సివిల్స్ శిక్షణ, జాబ్ మేళాల్లో 5000 మందికి పైగా అప్లికేషన్లు, ఒక్కరోజులో 1800 మంది ఉద్యోగాల భద్రత కల్పించడం జరిగిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో కూడా 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి, త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నాం అని తెలిపారు.10 పడకల డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయి అని,4 ఎకరాల్లో ఎలక్ట్రిక్ మహాప్రస్థానం నిర్మాణం ప్రారంభం కానున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, షెడ్లు, బీసీ రుణాల అమలు చేస్తున్నామని, పి ఎం కిసాన్ ద్వారా రైతులకు సోలార్ విద్యుత్, సాగునీటి పథకాలు. ఎక్స్టెండెడ్ మున్సిపల్ ఏరియాల్లో రోడ్లు, లైట్లు, తదితర అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఫైనాన్షియల్ స్థిరత్వం ఏర్పడుతున్నందున, గత 20%-%30 ఏళ్లుగా చెల్లించని పరిహారాలను కూడా త్వరలో చెల్లించే ప్రక్రియ వేగవంతం చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యాచరణలో మీడియా మిత్రుల సహకారం ఎంతో అవసరం అని, మీడియా ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం వల్లే, అర్హతలున్నవారు, అవసరమైన వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారు అని సంతోషాన్ని వ్యక్తం చేశారు.మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్, కంచం లీలావతి, గిర్రాజ్ నగేష్, శ్యామ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక దళిత పారిశ్రామికులకు ప్రోత్సహమివ్వండి

విశాలాంధ్ర-కదిరి టౌన్: ఔత్సాహిక దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్రోత్సహకాలు ఇవ్వాలని దళిత ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిక్కీ) రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ వెంకట రమణ కోలా పేర్కొన్నారు. 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ అరవింద్ పనగరియా మరియు కమిటీ సభ్యులతో తిరుపతి కలెక్టరేట్ లో గురువారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఎస్సి ఎస్టీ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. కమీషన్ బృందంతో చర్చించిన పలు అంశాలపై శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వెల్లడించారు. పారిశ్రామికంగా దళితులను ప్రోత్సహించడానికి అనేక అంశాలతో కూడిన ప్రతిపాదనలు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఐదు ప్రధాన అంశాలపై కమిషన్ చైర్మన్‌తో చర్చించారు. మొదటి తరం దళిత పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక వ్యాపార, నిరుద్యోగ యువత పారిశ్రామికంగా స్థిరపడాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం కీలకమన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం సూచనలతో ఎస్సి ఎస్టీ వర్గాలకు ప్రోత్సహం లభిస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న క్రెడిట్ లింక్డ్ ఇన్వెస్టమెంట్ సబ్సిడీని 25% నుండి 45% కు పెంచాలని ఆయన సూచించారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక గ్రాంటు ఇస్తున్న తరహాలోనే ఎస్సి ఎస్టీ వర్గాలకు ప్రత్యేక పారిశ్రామికి రాయితీలు ఇవ్వాలన్నారు. ఇంట్రెప్రేనేరు షిప్ (ఎంటర్‌ప్రైజెస్ షిఫ్) ,స్కిల్ దేవలప్మెంట్ లో దళిత వర్గాలను నిష్ణాతులుగా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అధ్యర్యంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రోక్యూర్మెంట్ పాలసీ లో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు ఇచ్చిన ఐదు శాతం రిజర్వేషన్ ను కచ్చితంగా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మరో బృహోత్తరమైన క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని అమలు చేయడంలో వాణిజ్య బ్యాంకులు నిరాదరణ చూపుతున్నా యని, దాన్ని సక్రమంగా అమలు జరిపించి మొదటి తరం దళిత పారిశ్రామిక వేత్తలకు ఆర్థిక భరోసా కల్పించి వికసిత భారత్ లో సుస్థిర స్థానం కల్పించాలని ఆయన డిమాండు చేశారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పెనుకొండ : మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేసవయ్య తెలిపారు. మహిళల్లో ఆత్మ గౌరవం,ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నిర్వహించడం జరుగుతోందని గుట్టూరు నందు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలను సూర్య నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో వక్తలు మాట్లడుతూ స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. మహిళలకు 3 నెలలపాటు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకో వాలన్నారు., కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నార న్నారు.ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలను మహిళల పేరు మీదనేఅందించడం జరుగుతున్నదన్నారు. నేడు పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఇలా ప్రతి మహిళ వివిధ రంగాలలో తమకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలన్నాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణ, పల్లవ రాజు, ఎల్లప్ప, రామకృష్ణ, జిల్లా కో ఆర్డినేటర్ రవి నాయక్, కార్పొరేషన్ తరపున పవని పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి శుభాకాంక్షలు వెల్లువ

విశాలాంధ-పెనుకొండ : మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ పొలిటికల్ అడ్వైజరి కమిటీ సభ్యులు మాలగుండ్ల శంకరనారాయణని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేసినందున కమిటీలో స్థానం లభించినందున ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సోమందేపల్లి మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు ఎంపీపీలు సర్పంచ్‌లు సింగల్ విండో చైర్మన్ వార్డు మెంబర్లు, పెనుకొండ మండలంలోని నాయకులు, పరిగి మండలం నాయకులు,రొద్దం మండలం నాయకులు కార్యకర్తలు వైసిపి నాయకులు, గోరంట్ల మండల వైసీపీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు పెద్ద ఎత్తున వచ్చి మాజీ మంత్రి శంకర్ నారాయణకు వారి క్యాంపు కార్యాలయం నందు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలోవైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దర్గా కమిటీ అధ్యక్షుడిగా మాణిక్యం బాబా

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులో నీ హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి దర్గా మరియు సంబంధిత మసీదులు ఈద్గా బరియల్ గ్రౌండ్ తదితర ఆస్తుల పరిరక్షణకై రాష్ట్ర వఫ్ బోర్డ్ వారు మాజీ సర్పంచ్ తెలుగుదేశం మైనారిటీ నాయకుడు మాణిక్యం బాబా ను మేనేజర్ ముతవల్లిగా, స్థానిక ఎనిమిది మందిని కార్యవర్గ కమిటీ సభ్యులుగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం కొత్తచెరువులోని హజరత్ మస్తాన్వలి దర్గా లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి కొత్తచెరువు ముస్లిం మైనారిటీల మధ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన వఫ్ బోర్డ్ వారికి, రాష్ట్ర వఫ్ బోర్డు అధ్యక్షుడు అజీజుర్ రెహమాన్‌కి, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్‌కి, రాష్ట్ర ముతవల్లిన అధ్యక్షుడు షకీల్ షఫీకి,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి కృతజ్ఞతలు మైనారిటీల అభివృద్ధికి, మహిళల అభ్యున్నతికి, పేద విద్యార్థులకు చేయూతనందిస్తూ, స్థానిక వఫ్ ఆస్తులను పరిరక్షిస్తూ బాధ్యతలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

తిమ్మమాంబకు నిర్విరామంగా ప్రదక్షిణలు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమానులోని తిమ్మమాంబ ఆలయంలో ధర్మవరానికి చెందిన తోపుడు బండిపై వ్యాపారం చేసుకునే చింతకాయల శ్రీనివాసులు అనే వ్యక్తి శుక్రవారం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్విరామంగా ప్రదక్షిణలు చేశారు. అమ్మవారి మహిమ తెలుసుకుని దైవచింతనతో అందరికీ శుభం కలగాలని కోరుకుంటూ ప్రదక్షిణలు చేసినట్లు శ్రీనివాసులు తెలిపారు. అతనికి గ్రామ సర్పంచ్ విష్ణుమూర్తి,ఆలయ కమిటీ సభ్యులు వెంకట నారాయణ,శ్రీనివాసులు శాలువాతో సత్కరించారు.

లారీని ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు



విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ జాతీయ రహదారి సమీపంలో గోనిపేట బ్రిడ్జి వద్ద అనంతపురం నుండి బెంగళూరు వైపు వెళ్తున్న గోధుమల లోడ్ లారీని వెనక నుండి హైదరాబాదు నుండి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టడంతో క్యాబిన్ ముందులో ఉన్న 6మందికి గాయాలయ్యాయి బస్సు ముందు భాగం నుంచి కొట్టడంతో గాయాలైన క్షతగాత్రులను వెంటనే పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో క్షతగాత్రులను బెంగళూరు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల మేరకు ముందు వెళ్తున్న లారీ డ్రైవరు బస్సుకు సైడ్ ఇవ్వకపోవడం తో అతివేగంగా వస్తున్న ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టిందని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ సంఘాల ఐక్యతతో మహాత్మ జ్యోతిబాపూలే, భారతరత్న,బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గార్ల జయంతి ఉత్సవ సభ ఈనెల 29న మంగళవారం సాయంత్రం 4 గంటలకు, గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు పెద్ద ఎత్తున జయంతి ఉత్సవ సభను నిర్వహించుటకు, ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను రాష్ట్ర రజక సంఘం నాయకులు దేవేంద్రప్ప విడుదల చేశారు.

ఎస్సీ నియోజకవర్గమా, బీసీ సామాజిక వర్గమా

విశాలాంధ్ర-గార్లదిన్నె : గార్లాదిన్నె మండలం అంబేద్కర్ విగ్రహం నందు మీడియా ముఖంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపకుడు ముకుందాపురం నాగరాజు మాట్లాడుతూ కన్నంపల్లి గ్రామానికి చెందిన గొల్ల జానకి అనే మహిళ తన వ్యక్తిగత విషయాలపై కులం పేరుతో అసభ్యకరమైన మాటలు మాట్లాడుతూ శింగనమల ఎమ్మెల్యేకి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నది ఎవరో ఇప్పటికైనా ఎమ్మెల్యే గుర్తించాలి. సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ న లేదా కన్నంపల్లి గ్రామానికి చెందిన ఆఇద్దరు మహిళల అని బహిరంగంగానే సింగనమల ప్రజలు చర్చించుకుంటున్నారు. మాదిగలను కులం పేరుతో పెట్టి తిట్టినప్పటికీ ఎనికేసుకుంటారా ఎమ్మెల్యే మాదిగలకు సమాధానం చెప్పాలి. కేవలం మీరు ఎస్సీ కులస్తులు అందులో మాదిగ కులానికి చెందిన వారు కావడం వలన. ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారనే విషయం తమరు గమనించుకోవాలి లేదా మాదిగలను తిట్టడానికే వీరిద్దరిని మీరు వెంట పెట్టుకున్నారా సమాధానం చెప్పాలి. బహిరంగ సభల్లో జాతి పట్ల మాదిగ కులస్తులు పట్ల గౌరవం ఉన్నదని మీరు చెబుతుంటారు కదా అవన్నీ కూడా బూటకపు మాటలేనా. నీ కులాన్ని ఎత్తిచూపి మాట్లాడినప్పటికీ వారిని ఎందుకు వెనుకేసుకుంటున్నారో సమాధానం చెప్పగలరా. లేదా ఇది ఎస్సీ నియోజకవర్గం అని తమరి కులాన్ని గుర్తించి చంద్రబాబు నాయుడు టికెట్ ఇచ్చారనే విషయం మీరు మర్చిపోయారా. మేము చెప్పినట్టుగానే నడుసుకుంటాది సింగనమల ఎమ్మెల్యే అంటున్న గొల్ల జానకి మా చేతిలో ఎమ్మెల్యే కీలుబొమ్మ అంటున్న జానకి. నియోజకవర్గం భయపరికేషన్లో అయినప్పుడు కావాల్సి ఉంటే వారిద్దరికే ఎమ్మెల్యే టికెట్లు ఇప్పించండి తమరు.ఎమ్మెల్యే ని దిగజార్చే విధంగా ఆడియో రికార్డులు ఉన్నాయి. వారిని మందలిస్తారా లేదా ఎమ్మెల్యే పరువు తీసినటువంటి వారిద్దరిని వెనకేసుకుంటారా. ఆరు మండలాలలో పనిచేస్తున్నటువంటి పోలీస్ అధికారులలారా కన్నంపల్లి కి చెందిన గొల్ల జానకి చుట్టూ ఎందుక తిరుగుతున్నారో మీరు చెప్పాలి. ఏం అధికారం ఉన్నదని పోలీసులు ఆమె చుట్టూ ఎందుకు తిరుగుతున్నారు. సర్పంచ్ ఆ. ఎంపీటీసీ నా. ఎంపీపీనా. జడ్పిటిసి నా. ఎమ్మెల్యే నా. ఎంపీ నా. మినిస్టర్ ఆ. ఏ అధికారం ఉన్నదని మీ వ్యక్తిత్వాన్ని దిగజార్చుకుంటున్నారు. పోలీసులు అన్న పోలీసు వ్యవస్థ అన్న ప్రజలకు చాలా గౌరవం ఉన్నది ఇలాంటి వారికి ఫోన్ చేసి మాకు హెల్ప్ చేయండి అని చెప్పి అడిగితే మీ పరువును ఎలా బజారుకీరుస్తుందో మీరే గమనించండి. ఎస్సీ ఎస్టీలను శరవాణి ద్వారా గా కులం పేరు పెట్టి దూషిస్తే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వారి పైన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి. అనంతపురం జిల్లా దళిత సంఘాల డిమాండ్. కులానికించపరిచే విధంగా మాట్లాడితే తాటతీస్తాం పెత్తందారులారా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి. 2019 సంవత్సరంలో దళిత ఎమ్మెల్యేని అడ్డం పెట్టుకొని. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒక కుటుంబం పెత్తనం ఐదు సంవత్సరాలు చలాయించిన దానికి కాను భారీ మూల్యం చెల్లించుకున్నారు అనే విషయం ఎమ్మెల్యే గుర్తుపెట్టుకోవాలి. ప్రస్తుతం ఆ ప్రజాప్రతినిధి గాని ఆ ప్రజా ప్రతినిధి భర్తను కానీ ఈ నియోజకవర్గంలో నుండి తరిమి కొట్టిన చరిత్ర దళిత సంఘాలకు మాదిగ నాయకులకు ఉన్నదనే విషయం ప్రతి ఒక్కరు గమనించాలి. మీ ఎమ్మెల్యే గౌరవాని కాపాడుకుంటారా వారి చేతిలో కీలుబొమ్మలాగా పిల్లిలాగా నడుచుకుంటారో. పోలీసు వారికి మా యొక్క విన్నపం కులం పేరుతో నీచాతి నీచమైన మాటలు మాట్లాడుతున్న గొల్ల జానకి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి లేదంటే పోలీస్ స్టేషన్ ఎదుట కుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నాకు సిద్ధమవుతున్న దళిత సంఘాలు సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అగ్ర కులస్తులు మీకు ఎమ్మెల్యే టికెట్ రాకుండా అడ్డుపడినప్పుడు ఎక్కడ దాక్కున్నారు వీరు. చెప్పగలరా. ఎమ్మెల్యే తండ్రి పై దాడి చేసినప్పుడు ఏ బొక్కలో దాక్కున్నారమ్మా. ఎన్నికల కంటే మునుపు ఎమ్మెల్యే ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో ప్రచురించినప్పుడు ఎక్కడ దాక్కున్నారు ఈ కులస్తులు. మీరు చెప్పగలరా. ఎమ్మెల్యే ని ఇబ్బంది పెట్టినప్పుడు ముందుకు వచ్చి అగ్ర కులస్తులను ప్రశ్నించింది ఏది కూడా దళిత సంఘాల నాయకులే అనే విషయం ఎవరైనా కానీ గుర్తుపెట్టుకోవాలి. ముఖ్యంగా అనంతపురం జిల్లా మాదిగల తో పెట్టుకుంటే పుట్టకథలు లేకుండా చేస్తాం. కావున మాకు న్యాయం జరగకపోతే రేపు ప్రధాన రహదారిపై గాని దిగ్భంధం చేయుటకు సమసిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నా.